
epaper.tcnewsdaily.com
www.tcnewsdaily.com

# తెలంగాణ చౌరస్తా

Voice Of Democracy

సంపుటి: 01 సంచిక:199

24 క్యారెట్లు 161,020.00 | కిలో వెండి 2,95,000.00 | tcnewsdaily | 27.02.2026 శుక్రవారం, హైదరాబాద్



ఉన్నదానితో తృప్తి చెందని వాడు.. వాడు కోరుకునే దేనిలోనూ కూడా తృప్తి చెందాడు - సోక్రటీస్

# తెలంగాణ ఆధిపత్యాన్ని సహించదు

## సమక్క,సారక్కలు, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశాం

హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అభ్యర్థుల తరపున పోరాటం సాగించాం


బాధ్యాతయుతంగా పనిచేయండి.

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు సేవ చేయండి

హార్వర్డ్ ను హైదరాబాద్ తీసుకొస్తా

గ్రూప్-1, 2 ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అధికారుల సమావేశాలో సీఎం రేవంత్ రెడ్డి

2లో



తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క, సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. హైదరాబాద్లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రూప్–1, 2 అధికారుల వెలిడిక్టరీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో 271 మంది గ్రూప్–1, 171 మంది గ్రూప్–2 అధికారులు, 51 మంది మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు.

-తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో



# కాంగ్రెస్ కుంభకోణాల ప్రభుత్వం

- రాష్ట్రంలో బుల్డోజర్ పాలన సాగుతోంది
- పెద్దలకు ఊడిగం... పేదలపై ప్రతాపమా..?
- భూదాన్ భూముల్లో పేదల ఇండ్లు కూల్చడం దారుణం
- తప్పు చేయకపోతే మంత్రులు ఎందుకు రాలేదు
- ముఖ్యమంత్రి కుటుంబసభ్యులే కబ్జాదారులు
- అండగా ఉంటాం.. అధైర్యపడకండి
- ఖమ్మం భూదాన్ నిర్వాసితులకు కేటీఆర్ భరోసా

2లో

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం కాదని, కుంభకోణాల రాజ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు ఇప్పటికే కోట్లాది రూపాయల పలు కుంభకోణాలకు తమ పార్టీ వెలుగులోకి తెచ్చిందని తెలిపారు. పేదల పట్ల దమనకాండ చేస్తున్న ప్రభుత్వం పెద్దలకు మాత్రం ఊడిగంచేస్తున్నదని మండిపడ్డారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల ఇండ్లను పరిశీలించేందుకు ఖమ్మంనగరానికి గురువారం ఆయన వచ్చారు.

-తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దు

- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ప్రభుత్వ స్కూల్స్, కళాశాలలలో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ను పకడ్బందీగా అమలు చేయాలి
- మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీ వాడాలి
- ప్రైవేట్ స్కూల్స్ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తే స్కూల్ సీజ్ చేయండి
- విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సమగ్ర నివేదిక అందించిన రాష్ట్ర విద్యా కమిషన్

తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో: భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ రీజియన్లో ప్రభుత్వ స్కూల్స్ మౌలిక సదుపాయాల కల్పన పైన దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సీఎం సూచనలు చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్లో తప్పని

।మిగతా 2 లో।





# బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఫెవికాల్ బంధం

- అందుకే కాళేశ్వరంపై సీబీఐ విచారణ ముందుకు సాగడం లేదు
- కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం
- 1.40 లక్షల కోట్లతో డీపీఆర్ను బీఆర్ఎస్ 1.80 లక్షలకోట్లకు ఎందుకు పెంచింది
- అసెంబ్లీ సమావేశాల్లో బావ, బావమరిది చెప్పాలి
- ఆ అప్పుతో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఆర్థికభారం
- బీఆర్ఎస్ అవినీతికి బీజేపీ పూర్తి మద్దతు
- కడుపులో విషం నింపుకుని ప్రజాపాలనపై విషం చిమ్ముతున్నారు
- పేదలకు ఇందిరమ్మ ఇండ్లే ప్రభుత్వ పేటెంట్
- వెలుగుమెట్లలో 2023లో ఇండ్లు కూలగొట్టింది.. గత ప్రభుత్వమే
- బాధితులకు ఇంటిస్థలం, ఇండ్లు ఇచ్చే బాధ్యత మాదే
- మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, వివేక్

తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో: బీఆర్ఎస్ సర్కారుకు కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంలా మారిందంటూ విమర్శలు గుప్పించిన బీజేపీ నాయకులే ఇప్పుడు అదే పార్టీకి సహకరిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కాళేశ్వరం అక్రమాలపై సీఐబీ విచారణకు అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దానిపై విచారణ కమిటీని నియమించామనీ, ఆ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టాలని కేంద్రాన్ని కోరామని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఫెవికాల్ బంధం వల్లే సీబీఐ విచారణ ముందుకు సాగడం లేదని విమర్శించారు. గురువారం హైదరాబాద్లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు బలరాంనాయక్, రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పట

।మిగతా 2 లో।

# జూబ్లీహిల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం

- ప్రాణాలతో బయటపడిన నలుగురు
- వస్త్ర దుకాణంలో భారీగా ఎగిసిపడిన మంటలు
- ఫైరింజన్లతో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- ఖాళీగా ఉన్న వస్త్రదుకాణం స్టోర్
- ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్
- హైదరాబాద్ లో వరుసగా అగ్నిప్రమాదాలు
- విచ్చలవిడిగా నిబంధనల ఉల్లంఘనలు
- కాగితాలకే పరిమితమవుతోన్న భద్రత



తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో: హైదరాబాద్ నగరంలో అగ్నిప్రమాదాలు జరగడం, కొన్ని సార్లు ప్రజలు ప్రాణాలు కోల్పోవడం, మరికొన్ని సార్లు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటపడటం కొత్తేమీ కాదు. జనవరి నెలలో నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన ఐదుగురు మృతి చెందారు. ఈ విషాధ ఘటన మరువక ముందే ఫిబ్రవరి 20న అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలోని

।మిగతా 2 లో।



# లాజిస్టిక్ హబ్‌గా తెలంగాణ


- అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు
- దేశ ఆర్థిక గమనాన్ని నిర్దేశించే దాంట్లో లాజిస్టిక్ రంగం కీలకం
- ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసుల పునర్నిర్మాణం
- ట్రాన్స్‌పోర్ట్ లాజిస్టిక్ ఇండియా-2026' సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు

2లో

# మావోయిస్టులు లొంగిపోతే ఉద్యమాలు ఆగవు

సీపీఐ జాతీయ నేత డాక్టర్ కే నారాయణ

2లో



# అనిల్ అంబానీ చుట్టూ దర్యాప్తు సంస్థల ఉచ్చు

- సీబీఐ కొత్త కేసులో విచారణ
- మరోవైపు ఈడీ ముందు అంబానీ హాజరు
- ఇప్పటివరకు 15,700 కోట్లు ఈడీ జప్తు
- మరిన్ని ఆస్తులు అటాచ్
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం

2లో



epaper.tcnewsdaily.com www.tcnewsdaily.com

# తెలంగాణ ఆధిపత్యాన్ని సహించదు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క, సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. హైదరాబాద్లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రూప్-1, 2 అధికారుల వెలిడిక్టరీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో 271 మంది గ్రూప్-1, 171 మంది గ్రూప్-2 అధికారులు, 51 మంది మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు.

స్వాతంత్ర్యానంతరం నల్గొండ పార్లమెంటు నుంచి దివంగత రావి నారాయణరెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచారని అన్నారు. బూర్గుల రామకృష్ణ రావు, పీవీ తెలంగాణ నుంచి పార్లమెంట్ కు ప్రాతినిధ్యం వహించారన్నారు. గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి నియామక పత్రాలను అందించామన్న సీఎం ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్మకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అభ్యర్థుల తరపున పోరాటం చేశామని గుర్తుచేశారు. కోర్టుల్లో వాదనలు బలంగా వినిపించామని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను కుటుంబసభ్యులుగా భావిస్తుందన్నారు.

బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించామని, అన్ని జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులనే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోందని, వారి ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని చెప్పారు. ఉద్యోగులే తమ కళ్లు, తమ ప్రతినిధులని కొనియాడారు. తాము ఎన్ని పాలసీలు చేసినా దానిని అమలులో ఉద్యోగులే చాలా ముఖ్యమన్నారు.

"మీకు ఉద్యోగాలు వచ్చాయన్న సంతోషాన్ని కొంతమంది ఒక్క రోజు కూడా మిగిలించలేదు. ప్రభుత్వం గ్రూప్1 ఉద్యోగాలను అమ్ముకుందని గిట్టని వాళ్లు ప్రచారం చేశారు. న్యాయస్థానాల్లో కూడా లీగల్ లిటిగేషన్లు పెట్టారు. రాజకీయ పార్టీలు చేసిన ఆరోపణలు మీరు చూశారు. ఎక్కడా కూడా ప్రభుత్వం తప్పులు చేయలేదు. ఆ అవకాశం ఇవ్వదు. ఈ పిల్లలు మెరిట్లోనే సెలెక్ట్ అయ్యారు. వాళ్లమీదున్న నమ్మకమే గ్రూప్1,2 అధికారులుగా చేసింది. ఎవరూ ఏమనుకున్నా వాళ్ల పక్షాన నేను నిలబడ్డాను. మీలో చాలామంది ఐఏఎస్, ఐపీస్లుగా అవ్వడానికి అవకాశం ఉంది. బాధ్యాతయుతంగా పనిచేయండి. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు సేవ చేయండి" రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి మెకానికల్గా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను కలవటానికి రాలేదన్న సీఎం ఇదొక భావోద్వేగమని తెలిపారు. చిత్తశుద్ధితో పని చేసి గ్రూప్1 అధికారులు ఐఏఎస్లుగా ఎంపిక కావాలని చెప్పారు. ఇందులో నుంచి కొద్దిమందే ఐఎఎస్ ఐపీఎస్లుగా అవుతారని మీపై ఉన్న బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులను ఉద్దేశించి మన మూలాలు, నేపథ్యం గుర్తుపెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

ముందుగా నిరుద్యోగుల నుంచి ఉద్యోగులుగా మారిన వారందరూ ఇప్పుడు తల్లిదండ్రులను మంచిగా చూసుకోకపోతే తన ఆలోచన విఫలం అయినట్లుగానే భావిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రులను చూసుకోకపోతే వారి జీతాల నుంచి 10 నుంచి 15 శాతం కోత విధించే పాలసీని రాబోయే అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. ఈ మధ్య తాను కూడా హర్వర్డ్ యూనివర్సిటిలో స్టూడెంట్ గా వెళ్లానన్న సీఎం ఎంసీహెచ్ఆర్డీ హార్వర్డ్ మధ్య ఎంవోయూ చేస్తానని ప్రకటించారు. మరో ఆరు నెలల్లో హార్వర్డ్ యూనివర్సిటీ ఎంసీహెచ్ఆర్డీకీ రాబోతుందన్నారు. హార్వర్డ్ను హైదరాబాద్ తీసుకొచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

# కాంగ్రెస్ కుంభకోణాల ప్రభుత్వం

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం కాదని, కుంభకోణాల రాజ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు ఇప్పటికే కోట్లాది రూపాయల పలు కుంభకో ణాలకు తమ పార్టీ వెలుగులోకి తెచ్చిందని తెలిపారు. పేదల పట్ల దమనకాండ చేస్తున్న ప్రభుత్వం పెద్దలకు మాత్రం ఊడిగంచేస్తున్నదని మండిపడ్డారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల ఇండ్లను పరిశీలించేందుకు ఖమ్మంనగరానికి గురువారం ఆయన వచ్చారు.

సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బుల్డోజర్ పాలన నడుస్తున్నదని ఆరోపించారు. హైదారాబాద్లో కూడా వికలాంగుల ఇండ్లను కూడా కూలగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువులే కబ్జాదారులు అని, రేవంత్ ప్రభుత్వం వారికి కొమ్ము కాస్తూ పేదలను మాత్రం వీధుల పాలు చేస్తుందని అన్నారు. గాంధీనే ఆదర్శమని చెప్పుకునే రేవంత్రెడ్డి పేదల వుసురు పోసుకుంటూ గాడ్సేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం భూదాన్ నిర్వాసితుల విషయంలో తప్పు చేయక పోతే మంత్రులు సంఘటనా స్థలాన్ని ఎందుకు సందర్శించడం లేదని ప్రశ్నించారు.

అసలు భూదాన్ భూమి అంటేనే దానంగా ఇచ్చే భూమి అన్నారు. అటువంటి భూమిలో పేదల ఇండ్లు కూల్చడం ప్రభుత్వ దమనకాండకు నిదర్శనమన్నారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మన ప్రభుత్వంలో ఇండ్లు నిర్మించి గృహ ప్రవేశం చేయించే బాధ్యత తనదేనన్నారు. అప్పటి వరకు బాధితుల పక్షాన న్యాయ పోరాటం చేస్తామన్నారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్, పార్టీ ఖమ్మం, భద్రాద్రి జిల్లాల అధ్యక్షులు తాతా మధు, రేగా కాంతారావు, సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, నగర అధ్యక్షులు పగడాల నాగరాజులతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దు

మొదటి పేజీ తరువాయి



సరిగా పాలు ఉండేలా చూడాలని, ఆ పాలు విజయ డైరీ నుంచి సేకరించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీ వినియోగించాలన్న సీఎం కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో రవాణాతో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్ల ఏర్పాటుపైన అధ్యయనం చేయాలని సూచించారు. ప్రైవేట్ స్కూల్స్ నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని ఆదేశించారు. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్లని ప్రజాభిప్రాయం కోసం వెబ్సైట్ లో ఉంచాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యా విధానం రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక సమర్పించారు. అనంతరం ఆకునూరి మురళి మీడియాతో మాట్లాడుతూ 305 స్కూళ్లను సందర్శించామని తెలిపారు. కేవలం పాఠశాల విద్యాలోనే 52 అంశాలతో కూడిన నివేదికను రేవంత్ రెడ్డికి సమర్పించినట్లు చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో 46 సమావేశాలు జరిపామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెట్టాలని సిఫార్సు చేశామని, విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నివేదికను రూపొందించామని తెలిపారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజులపై కొన్ని సిఫార్సులు చేశామని, స్కూల్ డిస్ట్రిక్ ఉండాలని కొన్ని సిఫార్సులు చేశామని, ఒకటో తరగతి నుంచి మూడు భాషల విధానం ఉండాలని సిఫార్సు చేశామని ఆకునూరి మురళి అన్నారు. గతంలో ఆరుట్ల స్కూల్లో 600 మంది ఉండేవారని, ప్రస్తుతం ఆరుట్ల స్కూల్లో 1,600 మంది విద్యార్థులకు పెరిగారని గుర్తు చేశారు. ప్రతి మండలంలో రెండు ప్రభుత్వం పాఠశాలల్లో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని తెలిపారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు 434 సిఫార్సులు చేసినట్లు ఆకునూరి మురళి వెల్లడించారు. ప్రతి మండలంలో సగటున 3 పాఠశాలలు ఉండేలా చర్యలు చేపట్టాలని నివేదించినట్లు తెలిపారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేకమైన వ్యవస్థ ఉండాలని సిఫార్సు చేసినట్లు మురళి వివరించారు. నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు ఇంగ్లిష్లో భోధన ఉండాలని నివేదికలో పేర్కొన్నట్లు చెప్పారు



# లాజిస్టిక్ హబ్గా తెలంగాణ

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

తెలంగాణను దేశంలోని అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమనీ, దానికోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు అన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ ఇంటిగ్రేషన్, పాలసీ అండ్ రెగ్యులేటరీ ఫెసిలిటేషన్, సుస్థిరాభివృద్ధి, గ్రీన్ లాజిస్టిక్స్, నైపుణ్యాభివృద్ధి ఆవిష్కరణలతో 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం' అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో 'మెస్సే ముంచెన్ ఇండియా(జర్మనీ అనుబంధ సంస్థ)' నిర్వహిస్తోన్న 'ట్రాన్స్పోర్ట్ లాజిస్టిక్ ఇండియా2026' సదస్సులో గురువారం ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ఆర్థిక గమనాన్ని నిర్దేశించే కీలక రంగాల్లో ప్రధానమైన 'లాజిస్టిక్ రంగం' అనీ, దాని అభివృద్ధి కోసం భవిష్యత్ ప్రణాళికల్ని రూపొందించామని వివరించారు. 2047 నాటికి తెలంగాణను తిరుగులేని శక్తిగా మారుస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసుల పునర్నిర్మాణం, ఏఐ ఆధారిత ఇంటెలిజెంట్ లాజిస్టిక్స్, సస్టైనబిలిటీ అనే మూడు ప్రధాన మార్పులు లాజిస్టిక్స్ రంగాన్ని సమూలంగా మార్చేస్తున్నాయన్నారు. భౌగోళికంగా రాష్ట్రానికి ఉన్న అనుకూలతలను 'డిజైన్ అడ్వాంటేజ్'గా మార్చుకుంటున్నామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో ఫేజ్ 2, కొత్త ఎయిర్ పోర్టులు, డ్రై పోర్టు, తెలంగాణ లాజిస్టిక్స్ పాలసీ 2.0, లాజిస్టిక్ హబ్స్ తదితర ప్రాజెక్టులు ఈ రంగంలో రాష్ట్రాన్ని అంతర్జాతీయస్థాయి కేంద్రంగా మారుస్తాయని అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఫెవికాల్ బంధం

మొదటి పేజీ తరువాయి



ఇప్పటివరకు జరిగిన పార్లమెంటు, ఉప ఎన్నికలు, పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. కడుపులో విషం పెట్టుకుని ప్రజా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి బీజేపీ నేతలు వంతపాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ను కాదని కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టిందని అన్నారు. ఆ ప్రాజెక్టును ఎనిమిదో వింతగా ప్రచారం చేసిందని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టును టూరిస్టు కేంద్రంగా మార్చేందుకు బస్సులు పెట్టి తీసుకెళ్లారని, చివరికి అది పేకమేడల్లా కూలిందని ఎద్దేవా చేశారు. మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్, బావ బావమరుదులు వచ్చి మాట్లాడాలని సూచించారు. దానిపై రాష్ట్ర ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందన్నారు.

బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష కాంగ్రెస్ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్రంగా చర్చించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రెడీగా ఉందని చెప్పారు. రూ.1.40 లక్షల కోట్లతో డీపీఆర్ సిద్ధం చేసిన బీఆర్ఎస్...దాన్ని రూ.1.80 లక్షల కోట్లకు బడ్జెట్ పెంచిందని తెలిపారు. నాలుగేండ్లలో 168 టీఎంసీల నీరు ఇస్తామని చెప్పి వంద టీఎంసీలను మాత్రమే ఇచ్చిందన్నారు. మిగతా నీటిని సముద్రం పాలుజేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి వర ప్రదాయినిగా పేరొందిన ప్రాణహిత చేవెళ్ల పెండింగ్ పనులను కొనసాగించలేదని చెప్పారు. చాలా చోట్ల పిల్ల కాల్వలను కూడా తవ్వలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి చేసిన అప్పుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 48వేల కోట్లు రీపేమెంట్ చేసిందన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఆర్థికభారం పడుతోందని తెలిపారు. అయినప్పటికీ ప్రజాసంక్షేమాన్ని కొనసాగిస్తూ... ముందుకు పోతున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి ప్రాజెక్టుల విషయంలో ఉత్తర తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 196 టీఎంసీల నీరు ఇస్తామని చెప్పి 168 టీఎంసీలకు పరిమితం చేసిందని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక బీఆర్ఎస్ సర్కారు చేసిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేసిందని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందన్నారు. దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో బీఆర్ఎస్ ధనిక పార్టీగా మారిందని చెప్పారు. సుమారు వెయ్యి కోట్ల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్లు, ఎలక్ట్రోరల్ బాండ్లు దీనికి నిదర్శనన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా ఏర్పడిన నష్టాన్ని కేసీఆర్ నుంచి వసూలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

2023 జులై15న వెలుగుమట్లలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే పేదల ఇండ్లను కూలగొట్టించిందని చెబుతూ నాడు కూల్చివేత ఘటనల ఫొటోలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు ప్రదర్శించారు. వెలుగుమెట్లలో పేదలకు తిరిగి ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసిందన్నారు. కానీ ఇందిరమ్మ ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులకనుగుణంగా అక్కడ అక్రమంగా ఉన్న ఇండ్లను తొలగించిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు అక్కడ అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇండ్లు ఇస్తామన్నారు. పేదలే ఇందిరమ్మ ప్రభుత్వ పెటెంట్ అని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్రావు, ఫామ్హౌస్లో ఉండి కుట్రలు చేస్తున్న కేసీఆర్ ఇప్పటికైనా కాళేశ్వరంలో దోచుకున్న, దాచుకున్న సొమ్ములో కొంత భాగాన్ని బయటకు తీసి పేదలకు ఇండ్లు కట్టించి పాప పరిహారం చేసుకోవాలని సూచించారు



# జూబ్లీహిల్స్లో భారీ అగ్ని ప్రమాదం


మొదటి పేజీ తరువాయి

ఆదిత్య ఎన్క్లేవ్ భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చిక్కుకున్న ప్రాణాలతో బయటపడ్డారు. తాజాగా జూబ్లీహిల్స్ లోని ఓ వస్త్రదుకాణంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని ఓ వస్త్రదుకాణంలో జరిగిన అగ్నిప్రమాదం కలకలం సృష్టించింది. చెక్పోస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఓ వస్త్ర దుకాణం వెలపల అంటుకున్న మంటలు క్రమంగా నాల్గో అంతస్తు వరకూ వ్యాపించాయి. భవనానికి ముందు భాగంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో చేసిన దేవాలయ నమూనా పూర్తిగా దగ్ధమైంది. గత కొంత కాలంగా స్టోర్ మూసి వేసి లోపల ఆధునీకరణ పనులు చేస్తున్నారు. వారం రోజులుగా నలుగురు అక్కడ పని చేస్తున్నారు. వారంతా మంటలు గమనించి అతి కష్టంమీద బయటకు వచ్చారు.

మొదటి అంతస్తు నుంచి వ్యాపించిన మంటలు నాల్గో అంతస్తు వరకూ వ్యాపించడం గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. ఘటనాస్థలంలో డీఆర్ఎఫ్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సైతం చేరుకుని ఫైర్ సిబ్బందికి ఆటంకం కలగకుండా చూశారు. వారం రోజులుగా లోపల వెల్డింగ్ సహా ఇతర పనులు చేస్తున్న నలుగురు పనివాళ్లు ఈ ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. మొదటి అంతస్తులో పని చేస్తుండగా తొలుత మంటలు కింద అంటుకోగా, క్రమంగా నాల్గో అంతస్తు వరకూ వ్యాపించాయి. మంటలు చూసి వెంటనే అక్కడి నుంచి పై అంతస్తులకు వెళ్లారు. పొగలు దట్టంగా ఉండటంతో ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు. చివరకు మొదటి అంతస్తులో భవన అద్దాలను పగలకొట్టి బయటపడ్డారు. మంటలు వచ్చిన వెంటనే తమతో పాటు ఉన్న ఓనర్ బయటకు వెళ్లిపోయాడని, తమను అప్రమత్తం చేసి ఉంటే ఇంకా ముందే బయటకు వచ్చేవాళ్లమని పని వాళ్లు చెబుతున్నారు. ఓ దశలో శ్వాస ఆడక చనిపోతామని భయమేసిందని వెల్లడించారు. మరోవైపు ఘటనాస్థలాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పరిశీలించారు. ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునారావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

11.20 ఫైర్ కాల్ వచ్చిందని, మూడు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పివేశామని ఘటనపై దర్యాప్తు చేస్తామని సికింద్రాబాద్ అగ్నిమాపక అధికారి శ్రీరాజు తెలిపారు. భవనానికి అగ్నిమాపక శాఖ అనుమతులు ఉన్నాయో లేదో అని దర్యాప్తులో తెలుస్తుందని అన్నారు. మంటలను ఆర్పేందుకు సుమారు 30మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారని అయన వెల్లడించారు.

హైదరాబాద్లో అగ్నిప్రమాదం జరిగినప్పుడే నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి వస్తుండడం విచిత్రం. ప్రమాదం జరిగిన తర్వాత సీజ్ చేయడం, కేసులు, కమిటీలు ఇవన్నీ పరిపాటిగా మారాయి. ప్రమాదం జరగడానికంటే ముందే నిరంతరం విస్తృత తనిఖీలు ఎందుకు లేవనేది సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోతుంది. ఎన్ని భవనాల సెల్లార్లలో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగుతున్నాయో? స్పష్టమైన డేటా లేకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నగరం అభివృద్ధి చెందుతున్న కొద్దీ భవనాలు ఎత్తు కూడా పెరుగుతోంది. కానీ భద్రత మాత్రం కాగితాలకే పరిమితమవుతోంది. ఎంత మంది మరణించినా ప్రభుత్వ విభాగాలకు మాత్రం కనువిప్పు కలగడం లేదు



# అనిల్ అంబానీ చుట్టూ దర్యాప్తు సంస్థల ఉచ్చు

**న్యూఢిల్లీ, తెలంగాణ చౌరస్తా:**

పలు బ్యాంక్లను వేల కోట్ల రూపాయలకు ముంచిన మోసం కేసులో రిలయన్స్ గ్రూప్ చైర్మెన్ అనిల్ అంబానీ చుట్టూ కేంద్ర దర్యాప్తు సంస్థల ఉచ్చు బిగుస్తోంది. ఒకే రోజున అటు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణను ఎదుర్కోవడంతో పాటు, ఇటు సీబీఐ నమోదు చేసిన కొత్త బ్యాంకు మోసం కేసులో ఆయన నివాసం, కార్యాలయాల్లో సోదాలు జరిగాయి. ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) ఫిర్యాదు మేరకు అనిల్ అంబానీ, రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్కామ్) పై సీబీఐ తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

2013-17 మధ్య కాలంలో బీఓబీలో విలీనం కాకముందు అప్పటి విజయ బ్యాంక్, దేనా బ్యాంక్ నుండి పొందిన రుణాలను పక్కదారి పట్టించి బ్యాంకుకు రూ.2,220 కోట్ల నష్టం కలిగించారనేది ప్రధాన ఆరోపణ. ఈ కేసు నమోదు చేసిన వెంటనే గురువారం నాడు సీబీఐ బృందాలు ముంబయిలోని అనిల్ అంబానీ నివాసం అబోడ్, ఆర్కామ్ రిజిస్టర్డ్ కార్యాలయాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించి పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నాయి. వాస్తవానికి ఈ రుణ ఖాతాను 2017లోనే మొండి బాకీగా ప్రకటించారు. అయితే.. దీనిని మోసపూరితమైనది (ఫ్రాడ్)గా గుర్తించడంపై అంబానీ బాంబే హైకోర్టు నుంచి స్టే పొందారు. ఫిబ్రవరి 23న ఆ స్టే గడువు ముగియడంతో బ్యాంక్ ఆఫ్ బరోడా వెంటనే ఫిర్యాదు చేసింది.

దాదాపు రూ.40,000కోట్ల భారీ బ్యాంకింగ్, మనీ లాండరింగ్ కేసులో అనిల్ అంబానీ గురువారం ఢిల్లీలోని ఇడి కార్యాలయంలో రెండో విడత విచారణకు హాజరయ్యారు. ఉదయం 10:30 గంటలకు ఆయన సెంట్రల్ ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకోగా.. అక్కడ అధికారుల బృందం ఈ భారీ రుణాల దారి మళ్లింపు, ఆర్థిక లావాదేవీలపై ఆయనను సుదీర్ఘంగా ప్రశ్నించింది. ఈ విచారణకు ఒకరోజు ముందు బుధవారం ముంబయిలోని పాలి హిల్ ప్రాంతంలో ఉన్న ఆయన 17 అంతస్తుల నివాసం అబోడ్ను ఈడీ అధికారులు జప్తు చేశారు. దీని విలువ సుమారు రూ. 3,716 కోట్లుగా ఉంటుందని అధికార వర్గాల అంచనా.

తన వ్యక్తిగత ఆస్తులను అప్పులు ఇచ్చిన బ్యాంకుల నుంచి కాపాడుకోవడానికి అనిల్ అంబానీ ఈ నివాసాన్ని రైస్ఇ ట్రస్ట్ అనే ప్రయివేటు ఫ్యామిలీ ట్రస్ట్కు బదిలీ చేసినట్టు ఈడీ దర్యాప్తులో తేలింది. దీనిని సంపదను దాచుకునే మోసపూరిత ప్రయత్నంగా ఇడి వర్గాలు అభివర్ణించాయి. తాజా చర్యతో ఈ కేసులో ఇప్పటివరకు ఈడీ జప్తు చేసిన మొత్తం ఆస్తుల విలువ రూ.15,700 కోట్లకు చేరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ మొత్తం వ్యవహారాన్ని పర్యవేక్షిస్తోంది. ఏకకాలంలో రెండు అతిపెద్ద దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగడంతో అనిల్ అంబానీకి మరింత ఉచ్చు బిగిసిందని స్పష్టమవుతోంది. తాజా పరిణామాలు కార్పొరేట్, బ్యాంకింగ్ రంగాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# మావోయిస్టులు లొంగిపోతే ఉద్యమాలు ఆగవు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**



మావోయిస్టులు లొంగిపోయినంత మాత్రాన ఉద్యమాలు ఆగిపోతాయనుకోవడం పొరపాటేనని సీపీఐ జాతీయ నేత డాక్టర్ కే నారాయణ పేర్కొన్నారు. పేదరికం లేని రాజ్యాలు సృష్టిస్తే నక్సలైట్లు ఉండరని తెలిపారు. మావోయిస్టుల లొంగుబాటుపై ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో దోపిడీదారులు ఉన్నంతకాలం ఏదో ఒకచోట.. ఏదో ఒక రూపంలో ఉద్యమాలు జరుగుతూనే ఉంటాయని పేర్కొన్నారు. చెట్టుకొట్టేస్తే మళ్లీ మొలకలు వస్తాయని, అరాచకాలు, దోపిడీలు పెచ్చుమీరితే మళ్లీ ఉద్యమాలు పుట్టుకొస్తాయని నారాయణ స్పష్టంచేశారు

# వికసిత్ భారత్ 2026 పోస్టర్ రిలీజ్

- సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్




**కరీంనగర్, తెలంగాణ చౌరస్తా:** వికసిద్భారత్ కరీంనగర్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ 2026 పోటీలకు గాను పోస్టర్ని సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్ రిలీజ్ చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ఎమర్జెన్సీ పై తమ అభిప్రాయాలను ఆలోచనలను రాజ్యాంగబద్ధంగా ఏర్పడే పరిస్థితులను సవివరంగా వ్యక్తపరచాలని విద్యార్థులను ఉద్దేశించి కోరారు. వికసిద్భారత్ 2026 జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలను 18 నుండి 25 సంవత్సరాల వయసు గల యువతి యువకులకు "50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ : లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ" అనే విషయంపై మూడు నిమిషాల పాటు హిందీ,ఇంగ్లీష్,తెలుగు భాషలలో మాట్లాడడానికి అవకాశం కల్పించారు.ఈ జిల్లా స్థాయి పోటీలకు ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 28 ఫిబ్రవరి 2026 న ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ తెలిపారు.ఈ పోటీలో పాల్గొనేవారు ముందుగా మై భారత్ పోర్టల్ లో విక సిద్ భారత్ ఈవెంట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.టిజిసి జిటిఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ...గత సంవత్సరం మాదిరిగానే విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా వ్యక్తపరచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.మేరా యువ భారత్ జిల్లా అధికారి ఎం.వెంకట రాంబాబు మాట్లాడుతూ.... జిల్లా స్థాయిలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కరీంనగర్ జిల్లా పేరు ప్రఖ్యాతులను జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లేలా తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు.విద్యార్థులంతా నిస్సంకోచంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పల్స్ పి.నితిన్ పాఠక్, టి.రాజయ్య,వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీల సమన్వయకర్త బి.ఎలిజబెత్ రాణి అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ పిఓలు శ్రీనివాస్ రెడ్డి, సత్య ప్రకాష్,డాక్టర్ కే. అర్జున్,వెంకటేశ్వర్లు,రాజేందర్ రాజేష్ తదితర అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టారు.గ్రామంలోని పలు వార్డుల్లో హ్యాండ్ బోర్లు పనికి రాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించిన గ్రామ సర్పంచ్ మిట్టపల్లి కొమురయ్య వెంటనే స్పందించి మరమ్మతు పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిట్టపల్లి కొమురయ్య,ఉప సర్పంచ్ ధర్మముల రవి, కార్యదర్శి,మహేందర్,వార్డ్ మెంబర్ లు,కొత్తగట్టు కల్యాణి మధు,చిలుముల స్వరూప సందీప్,కారోబార్ ఎల్లందుల రాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ మున్నూరి కుమార్తెల వివాహం హైదరాబాద్ నార్సింగ్ అడ్రస్ కన్వెన్షన్ లో వివాహవేడుక ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సినీ నిర్మాత, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల పాండురంగ రావు వేడుకలకు హాజరై నవ వధూవరులను ఆశీర్వదించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

-శేరిలింగంపల్లి తెలంగాణ చౌరస్తా



## పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సహకరించండి

- తోషిబా యాజమాన్యాన్ని కోరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా :** పటాన్ చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తోషిబా యాజమాన్యాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం లో గల తోషిబా పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులకు పరిశ్రమ యాజమాన్యం సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ప్రధానంగా ఇటీవల పటాన్ చెరు నియోజకవర్గానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడం జరిగిందని, శాశ్వత ప్రతిపాదికన అమీన్ పూర్ పరిధిలోని సర్వేనెంబర్ 993లో కళాశాల భవనం, హాస్టల్ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. నిధుల కొరత మూలంగా భవన నిర్మాణ పనులు ముందుకు కొనసాగడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో కళాశాల మరియు హాస్టల్ భవన నిర్మాణాల కోసం 45 కోట్ల 70 లక్షల రూపాయలతో ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు అంచనాల రూపొందించడం జరిగిందని వారి దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని పారిశ్రామిక రంగానికి అత్యంత ఆవశ్యకమైన ఇంజనీర్లను తయారు చేయడంలో పాలిటెక్నిక్ కళాశాల కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లో పరిధిలో పారిశుధ్య నిర్వహణలో కీలకమైన వాహనాల కొనుగోళ్లకు సైతం సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధులు అతి త్వరలో యాజమాన్యంతో చర్చించి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమ సిఎండి హిరోషి ఫురుట, డైరెక్టర్ మానవ వనరుల విభాగం కట్టుతోషి మారుమోతో, హెచ్ ఆర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## న్యాయవాదుల రక్షణ చట్టంకై పాదయాత్ర

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోర్టులో పని చేసే న్యాయవాదుల రక్షణ చట్టం కోసం మహా పాదయాత్రను ప్రారంభించారు. నారాయణపేట జిల్లా బార్ అసోసియేషన్స్ సభ్యులు జిల్లా కోర్టు నుంచి పాదయాత్రను ప్రారంభించారు.న్యాయవాదుల రక్షణ చట్టం వచ్చేవరకు తమ పోరాటం ఆగదన్నారు. న్యాయవాదులు కాలేశ్వర్, మోహన్ యాదవ్, రాములు, మహేష్ యాదవులు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.మరో పక్క కోర్టు ఆవరణ ముందు నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి.



## శాతవాహనలో పి.జి పరీక్షా కేంద్రాల తనిఖీ

**కరీంనగర్, తెలంగాణ చౌరస్తా:** శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న పిజి ఎం.ఏ,ఎం.స్సీ,ఎం.బి.ఏ., ఎం.సి.ఏ.మొదటి సెమిస్టర్ పరీక్షలు మధ్యాన్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నడుస్తుండగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య యు.సతీష్ కుమార్ ఆకస్మిక తనిఖీలో భాగంగా వివేకానంద డిగ్రీ అండ్ పిజి కళాశాలను సందర్శించి పరీక్షలు నడుస్తున్న తీరును పరిశీలించారు.




## తెలుగులో పీహెచ్డీ ప్రవేశ మౌఖిక పరీక్షలు

**కరీంనగర్, తెలంగాణ చౌరస్తా:** శాతవాహన విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగంలో పీహెచ్డీ ప్రవేశ మౌఖిక పరీక్షలు 06 032026 & 07032026 న ఉదయం 10:30 నుండి విభాగాధిపతి కార్యాలయంలో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్సైట్లో చూడవలసిందిగా శాతవాహన విశ్వవిద్యాలయ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ సంచాలకులు డా.మహమ్మద్ జాఫర్ తెలిపారు.





# ఎమ్మెల్యే 'జీఎంఆర్' సొంత నిధులతో..

- 8 వేల మంది 'పది' విద్యార్థులకు ప్రత్యేక మోటివేషన్ క్లాసులు..
- పరీక్షా సామాగ్రి పంపిణ
- మొదటి రోజు 3000 మంది విద్యార్థులకు ప్రేరణ తరగతులు ప్రారంభం
- ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రయ్యచే ప్రత్యేక తరగతులు
- పట్టుదలతో చదివి లక్ష్యాన్ని సాధించాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు,తెలంగాణ చౌరస్తా :** ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి.. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో.. పటాన్ చెరు, జెపి కాలనీ డివిజన్లతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ఇంద్రేశం మున్సిపాలిటీ, పటాన్ చెరు మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 3000 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రయ్యచే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇంట్లో ఫోన్లు, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సొంత నిధులచే కొనుగోలు చేసిన పరీక్ష మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర రావు నాయక్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల హెడ్ మాస్టర్లు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కుల వివక్ష దాడిలో పసిపాప మృతి

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- రజక యూత్ అధ్యక్షుడు చింతల రాజు
- తొర్రూరు రజక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

**తొర్రూరు-తెలంగాణ చౌరస్తా:** కుల వివక్ష దాడిలో మృతి చెందిన పసిపాప కుటుంబానికి న్యాయం జరగాలని రజక యువజన సంఘము యూత్ా అధ్యక్షుడు చింతలరాజు అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా కుల వివక్షతో పెత్తందారులు జరిపిన దాడిలో రెండు నెలల పసిపాప మరణించడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ దారుణ ఘటనను నిరసిస్తూ తొర్రూరు పట్టణంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు.తొర్రూర్ రజక యూత్ అధ్యక్షుడు చింతల రాజు ఆధ్వర్యంలో ఆర్&బిగెస్ట్ హౌస్ నుండి గాంధీ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ.. ఈ నెల 18న జాతరకు వెళ్లిన కీర్తి కుటుంబంపై అదే గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులు విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపించారు.ఈ దాడిలో రెండు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోగా,గణేష్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. మహిళలను సైతం అసభ్య పదజాలంతో దూషిస్తూ అమానుషంగా ప్రవర్తించారని మండిపడ్డారు.నిరసనకారులు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ముందు పలు డిమాండ్లను ఉంచారు. దాడికి కారకులైన శ్రీనివాస్ రెడ్డి, తుక్కరం రెడ్డి, సర్పంచ్ సతీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కన్నెరెడ్డి, నరేష్లను వెంటనే అరెస్టు చేయాలి అని డిమాండ్ చేశారు. నిందితులపై హత్యా నేరంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలి. కేసు విచారణను వేగవంతం చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలి. బాధిత కుటుంబానికి భద్రత: బాధిత కుటుంబానికి తక్షణమే పోలీసు రక్షణ కల్పించి, ప్రభుత్వం ఆదుకోవాలి.ఇంత పెద్ద ఘటన జరిగినా స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు ఇప్పటివరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోవడంపై నిరసనకారులు అనుమానం వ్యక్తం చేశారు. కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పొడగంటి శేఖర్, జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, మడిపెద్ది సమ్మక్క ,వడ్డేపల్లి రామక్క,చింతల ఉమ,మడి పెద్ది రేణుక,మడిపెద్ది మల్లేష్ ,పైండ్ల రాజేష్, చింతల మల్లేష్ ,గొల్లపల్లి వెంకటేష్ ,చింతల ఉపేందర్, పోరండ్ల సురేష్ ,చింతల మధు,పైండ్ల సోమన్న,పైండ్ల సంపత్ ,మడిపెద్ది కార్తీక్, పైండ్ల వినయ్, ఓరుగంటి ప్రవీణ్,మడి పెద్ది ప్రవీణ్,లొంక రాజ్ కుమార్,పైండ్ల సుధాకర్,చింతల నాగన్న,సట్ల శ్రావణ్,సట్ల చంటి,చింతల వినయ్,చింతల సోమన్న,పైండ్ల వెంకటయ్య,రాజేష్,ఓరుగంటి కార్తీక్,పోరండ్ల సందీప్,పైండ్ల విజయ్,బిక్షపతి,కొండ్రాతి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి

- శక్తి కార్యక్రమంపై ఉపాధ్యాయులు, అధికారులతో సమీక్ష సమావేశం
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,తెలంగాణ చౌరస్తా :**

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ శక్తి కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులకు మధ్య మంచి కనెక్షన్ ఏర్పడాలని చేపట్టిన శక్తి కార్యక్రమం మంచి ఫలితాలు అందించిందని అన్నారు. శక్తి కార్యక్రమం అమలు వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, వారి విద్యా ప్రమాణాలు కూడా మెరుగ్గా అయ్యాయని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ మరిన్ని మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠాలు బోధించడమే కాకుండా పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రేమ చూపెడితే మంచి కనెక్టివిటీ ఏర్పడుతుందని, దీని కారణంగా విద్యార్థులు మంచి స్థాయికి ఎదిగేందుకు మనం మార్గదర్శకం చూపే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో చేపట్టిన శక్తి కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్, జిసిడిఓ కవిత, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.








## ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ హాస్టల్ విద్యార్థిపై హత్యాయత్నం

- తల్లిదండ్రులు ప్రశ్నిస్తే సమాధానం చెప్పని యాజమాన్యం
- ఈ ఘటనపై పోలీస్ స్టేషన్ కు వెళ్లొద్దని తల్లిదండ్రులను బెదిరించిన కరస్పాండెంట్
- కొత్త బిల్డింగ్ నిర్మాణానికి విద్యార్థిని బలి ఇవ్వాలని కరస్పాండెంట్ ఈ ఘటనకు పాల్పడ్డారని విద్యార్థి తల్లి తండ్రుల ఆరోపణ*

**తొర్రూర్ -తెలంగాణ చౌరస్తా:**

తొర్రూర్ పట్టణ కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి పక్కన ఉన్న ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ లో ఫిబ్రవరి 24 అర్ధరాత్రి, స్కూల్ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థి,దారావత్ హర్షవర్ధన్, టీక్యా తండా,పెద్ద వంగర మండలంకు చెందిన



ఐదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి గత మూడు సంవత్సరాలుగా ఆర్యభట్ట స్కూల్లో చదువుతున్నాడు.మంగళవారం అర్ధరాత్రి విద్యార్థిని కళ్లకు గంతలు కట్టి నోటిలో గుడ్డలు పెట్టి మెడకు, టవాల్ తో ఉరివేసారని, విద్యార్థి తల్లి అనిత తండ్రి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తోటి విద్యార్థులతో తెలిసిన వెంటనే పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డిని నిలదీసి అడిగామని సమాధానం చెప్పకుండా, మమ్ములను పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయవద్దని,బెదిరించాడని ఆందోళన వ్యక్తం చేశారు. నా పిల్లవాడిని చంపడానికి ప్రయత్నం,ఎవరు చేశారని కరస్పాండెంట్ ను నిలదీస్తే సమాధానం చెప్పకుండా, వెళ్లిపోయాడని, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. కావున దీనంతటికీ ఆర్యభట్ట స్కూల్ కరస్పాండ్ కారణమని, కొత్త బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కు నా కుమారున్ని బలి ఇవ్వాలని ఈ పని చేశాడని, తల్లిదండ్రులు ఆరోపించారు. కావున జిల్లా కలెక్టర్,7ఎస్పీ విద్యాశాఖ అధికారి, తక్షణమే స్పందించి నా కుమారుడైన హర్షవర్ధన్ చంపుటకు ప్రయత్నించిన, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ పై న్యాయ విచారణ చేపట్టి, వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, మాకు న్యాయం చేయాలని బాధిత తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## నారాయణపేట జిల్లా కలెక్టర్ గా ప్రతీక్ జైన్

- అడిషనల్ కలెక్టర్ గా జి.పణిందర్ రెడ్డి

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**



నారాయణపేట జిల్లా కలెక్టర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసినటువంటి సిక్తా పట్నాయక్ ను ప్రభుత్వం బదిలీ చేసింది.ఈమె స్థానంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్గా పనిచేసిన ప్రతిక్ జైన్ ను కేటాయించారు.నారాయణపేట కలెక్టర్ గా బదిలీ అయిన ప్రతిక్ జైన్ 2017 ఐఏఎస్ బ్యాచ్ కాగా గతంలో భద్రాచలంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పనిచేశారు. సిక్తా పట్నాయక్ సాధారణ బదిలీలో భాగంగా స్టేట్ ఫైనాన్స్ సెక్రెటరీగా బాధ్యతలు తీసుకున్నారు.2018 ఐఏఎస్ బ్యాచ్ పణిందర్ రెడ్డిను నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం కేటాయించారు.



## వీరసావర్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

- విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

వీరసావర్కర్ వర్ధంతిని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో గురువారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్ మాట్లాడుతూ హిందుత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన ప్రముఖ వ్యక్తి వీర సావర్కర్ అని అన్నారు. వీర సావర్కర్ 1883 సంవత్సరం నాసిక్ సమీపంలోని భాగూర్ గ్రామంలో జన్మించాడని,భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత,రాజకీయ నాయకుడన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవ కార్యకలాపాలు చేశాడని తెలిపారు.అభినవ భారత్ అనే విప్లవ సంస్థను స్థాపించాడనీ పేర్కొన్నారు. బ్రిటిష్ కు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితాన్ని కూడా గడిపాడని తెలిపారు.వీర సావర్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మురళీ భట్టడ్,రవికుమార్ గౌడ్,అరవింద్,కడుదాస్ ప్రవీణ్,శ్రవణ్,మ్యాతరి ఆకాష్, చక్రి,భోగం అన్వేష్,గిరీష్, బాలరాజు,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్లు పాఠాలు చెప్పట్లేదు

- మూడు నెలలు అవుతున్న ఒక్క క్లాస్ జరగలేదు
- అడిగితే చాట్ జిపిటి ఫాలో అవ్వమంటున్నారు
- రిజిస్ట్రార్ కి ఎంపీడీ విద్యార్థుల వినతి

**సికింద్రాబాద్, తెలంగాణ చౌరస్తా:**

ఉస్మానియా యూనివర్సిటీ ఓఎస్డీ ప్రొ.జితేందర్ నాయక్ కి గురువారం సాయంత్రం ఎంపీడీ ఫస్టియర్ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు.107 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో ఉదయం సాయంత్రం ఎటువంటి ప్రాక్టికల్స్ జరపడం లేదని,ప్రతిరోజు ప్రొఫెసర్స్,స్టాఫ్ వారికి ఎటువంటి సమయం లేకుండా వారి ఇష్టానుసారంగా చదువులు చెప్పకుండా కాలేజీకి వచ్చి వెళ్తుంటారని, మాకు ఎటువంటి క్లాసులు జరగడం లేదని, పైగా ప్రాక్టికల్ క్లాసులు చెప్పమనగా ఒకరేమో " ఎఐ " మరియు "చాట్ జిపిటి " (chatGpt )లో ఫాలో కమ్మంటారని, అసలు ప్రాక్టికల్స్ ఉండవని అంటున్నారని పేర్కొన్నారు. ముగ్గురు ప్రొఫెసర్లలో ఇద్దరు ప్రొఫెసర్లు తెలుసు అని మూడో ప్రొఫెసర్ ఎవరో నేటికి తెలియదన్నారు. వచ్చి అడ్మిషన్ తీసుకొని మూడు నెలలు గడుస్తున్న ప్రొఫెసర్స్ నెలలో ఒక్కరోజు వచ్చి ఆ నెల మొత్తం సంతకాలు పెట్టి వెళ్తుంటారు.ఇప్పటివరకు కాలేజీలో ఒక బాల్ గాని ఒక బ్యాటూ, నెట్స్ లేని పరిస్థితి దాపురించిందన్నారు. హాస్టల్ లో మెస్ లో వాటర్ వసతి లేదని, ఉస్మానియా యూనివర్సిటీలో అడ్మిషన్ పొంది ఎంత గోసపడుతున్నట్టు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉజ్వల పథకం సిలిండర్ల పంపిణీ

**నూతనకల్ తెలంగాణ చౌరస్తా:**

మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు గురువారం 13 మంది ఎస్సీ,ఎస్టీ, ఉజ్వల పథక లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది నవీలా ఉపేందర్, మహేష్,సురేష్,అశోక్ యాదవ్, బోల్క సైదులు, పొట్టపెంజర శ్రీకాంత్,నకిరెకంటి మధుసూదన్, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు



## అపర భగీరథ ప్రయత్నం... తాగునీటి కోసం

- ఇంటింటికి నల్లా బిగించిన సర్పంచ్ లావుడ్య పూర్ణ

**లక్ష్మీదేవిపల్లి, తెలంగాణ చౌరస్తా:**

లక్ష్మీదేవిపల్లి రూరల్ లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు దాహార్తితో అల్లాడకుండా తాగునీటి ఎద్దడి నివారణ కోసం గురువారం రేగళ్ల పెద్దతండ సర్పంచ్ లావుడియ పూర్ణ తన గిరిజన గ్రామంలో ఇంటింటికి స్వయంగా నల్లా బిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేగళ్ల పెద్ద తండా గిరిజనులు తనపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు ఆ ఊరి రుణం తీర్చుకునేందుకు వేసవిలో తాగునీటి ఎద్దడి నెలకొన్న సమస్యలను తీర్చేందుకు సర్పంచ్ స్వయంగా వేలాది రూపాయలను ఖర్చుపెట్టి ప్రతి ఇంటికి పంపులు బిగిస్తున్నామని నీటిని వృధా చేసుకుంటే రేపటి భవిష్యత్ తరాలకు కన్నీరు మిగులుతుందని అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ తాగునీటి మీ వృధా చేయరాదని అవసరం ఉన్న మేరకే వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు.





## వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయం

- మున్సిపల్ కమిషనర్ నాగరాజు
- 14వ వార్డులో కౌన్సిలర్ ఉదయజ్యోతితో కలిసి విస్తృత పర్యటన

**అశ్వారావుపేట,తెలంగాణ చౌరస్తా:**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ నాగరాజు హామీ ఇచ్చారు. బుధవారం స్థానికులు అందించిన వినతిపత్రంపై తక్షణమే స్పందించిన ఆయన, గురువారం వార్డు కౌన్సిలర్ భూక్యా ఉదయజ్యోతితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. వార్డులోని పలు వీధుల్లో కలియతిరుగుతూ స్థానికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రశాంతి నగర్లోని మిషన్ భగీరథ నీటి ట్యాంక్ ఎంతో కాలంగా నిరుపయోగంగా ఉండటంపై స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎండాకాలం



సమీపిస్తుండటంతో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. పల్లె దవాఖానాలో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని, వైద్య సేవల్లో జాప్యం జరగకుండా చూస్తామని తెలిపారు.అనంతరం మారుతినగర్లో పర్యటించి వీధిదీపాలు, సీసీ రోడ్ల అవసరాలను గుర్తించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రం, పాఠశాలను సందర్శించిన కమిషనర్.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యంపై రాజీ పడకూడదని సిబ్బందిని ఆదేశించారు. వార్డులో అవసరమైన చోట్ల కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామని కౌన్సిలర్కు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ భూక్యా ఉదయజ్యోతి మాట్లాడుతూ ..14వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అంతర్గత రహదారులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మురుగునీరు రోడ్లపైకి రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు





# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన
- గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాం
- ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు

**ఎలిగేడు,తెలంగాణ చౌరస్తా :** ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు స్పష్టం చేశారు. గురువారం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన, భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం రూ. 5 లక్షల నిధులతో అంగన్వాడి భవనం రేనివేషన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధి పనులు గ్రామస్తులు భాగస్వాములై నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు నిలదీయాలని సూచించారు. గ్రామంలో అనేక అభివృద్ధి పనులతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాలకు పరామర్శ

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**సుల్తానాబాద్, తెలంగాణ చౌరస్తా :** ఇటీవల పలు కారణాల చేత మృతి చెందిన బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గురువారం పరామర్శించారు. సుల్తానాబాద్ మండలంలోని సుగ్లాంపల్లి గ్రామం (1వ వార్డు )లో ఇటీవల మరణించిన వారి నివాసాలకు వెళ్లి, మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ పసెడ్ల మమత సంపత్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.



# చలో నాగర్‌కర్నూల్ విజయవంతం చేద్దాం

- ఐక్య విద్యార్థి సంఘాలు

**సికింద్రాబాద్,తెలంగాణ చౌరస్తా:** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామం మల్లన్న గుడి దగ్గర జరిగిన అమానుష ఘటనను ఖండిస్తూ ఈ నెల 28న,చేపట్టిన చలో నాగర్ కర్నూల్ విజయవంతం చేయాలని విద్యార్థులు పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న చలో నాగర్‌కర్నూల్ కార్యక్రమాన్ని ప్రొఫెసర్లు,అన్ని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రెండు నెలల పసికందును అమానుషంగా గాయపరిచి చంపడం అత్యంత దారుణమని,బాధితులను కులపరంగా దూషించడం మహిళలపై కూడ విచక్షణ రహితంగా దాడి చేయడం అత్యంత దారుణమన్నారు. ఈ కార్యక్రమం సమన్వయకర్త AIOBCSA ప్రధాన కార్యదర్శి నూకల మధు యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సైదులు యాదవ్, సోమశేఖర్, కంచర్ల బద్రి, డివైఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి, నాగేశ్వరరావు, ఎన్ ఎమ్ శ్రీకాంత్ యాదవ్, అరవింద్ గౌడ్, దర్శణ్, రమేష్ యాదవ్, నామ సైదులు, అవ్వారు వేణు, చేరాల వంశి,అశ్వణ్ కుమార్, కాశి విద్యార్థులు వీరు నాయక్,రాజశేఖర్,ప్రశాంత్,కిరణ్ పాల్గొన్నారు.



# నిందితులపై చర్యలు తీసుకోవాలి

- కాట్రపల్లి కొవ్వొత్తులతో నివాళులు

**హుజురాబాద్, తెలంగాణ చౌరస్తా:** రజక కుటుంబంపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని రజక సంఘం కాట్రపల్లి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.హుజురాబాద్, ఫిబ్రవరి 26 నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబం పై దాడి చేసి చిన్నారి మృతికి కారణమైన ఆగ్రకుల నాయకులను, వెంటనే శిక్షించాలని,రజక సంఘం ఒక బీసీ బిడ్డపై ఇంత క్రూరత్వంగా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కాట్రపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద రజక మహిళలు నాయకులు తో కలిసిని రసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని,వారి కుటుంబం పై అగ్రకుల నాయకులు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రజక కుటుంబంపై జరిగిన దాడిని యావత్తు రజక సమాజం ఖండించి,ఆ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.కులం పేరుతో దూషిస్తూ గుడిలోకి రానివ్వకపోవడం అమానుషమని అన్నారు.ఈ క్రమంలో వ్యతిరేకించిన కుటుంబ సభ్యులపై దాడి చేసి రెండు నెలల పసికందు మరణానికి కారణమైన ఆగ్రకుల నాయకులను కఠినంగా శిక్షించాలని అన్నారు.అలాగే కుటుంబ సభ్యులకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో . రజక సంఘం సభ్యులు ముప్పు లావణ్య,సహదేవ్ ఆధ్వర్యంలో కాట్రపల్లి గ్రామ సర్పంచ్ హైమా బిక్షపతి, ఉపసర్పంచ్ గంగాధరి బిక్షపతి, బీసీ ఆజాది ఫెడరేషన్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, ముప్పుకోటి రావుల శ్రీనివాస్ ,ముప్పు రమేష్, ఏ దులాపురం కృష్ణ చారి, తాళ్లపల్లి రాజు,సుద్దాల వీరయ్య మైస చంటి బాణాల కుమార్ సబ్బని రాములు తాళ్లపల్లి అనిల్ నిమ్మల ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు



# స్వేరో క్యాలెండర్ ఆవిష్కరణ

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:** నారాయణపేట జిల్లాలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గౌతమ్ చేతుల మీదుగా స్వేరో క్యాలెండర్ ఆవిష్కరించారు.స్వేరో జిల్లా అధ్యక్షులు నడ్డి రాజు,స్టేట్ కమిటీ ఈసీ బోడా వెంకటేష్,మాజీ మార్కెట్ చైర్మన్ బుల్లెట్ రాజు,స్వేరో కోర్ సతీష్, స్వేరో మీడియా ఇన్చార్జి కొత్తపల్లి నరేష్ పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్ష ఓరియంటేషన్ మీటింగ్

- పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు,సిఎంఓ రాజేంద్ర కుమార్

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:** పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్ 2026 నిర్వహణకు సంబంధించి నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కృష్ణగోకులం హైస్కూల్ లో ఓరియంటేషన్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు సుమారు 95 మంది పాల్గొన్నారు.గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) ఇతర జిల్లా విద్యాశాఖ అధికారులు హాజరై, ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణపై తగిన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. పరీక్షలు సజావుగా, పారదర్శకంగా, నియమాలకు అనుగుణంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, మాల్ ప్రాక్టీస్‌లు నివారించాలని, విద్యార్థులకు సరైన వాతావరణం కల్పించాలని సూచించారు. తెలంగాణలో పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ మార్చి 2026లో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించబడనున్నాయి.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు,సిఎంఓ రాజేంద్ర కుమార్, ఏసిజిఈ శశికుమార్,ఎంఈఓలు పాల్గొన్నారు.



# డ్రైనేజి పనులను ప్రారంభం

- గ్రామ పరిశుభ్రతయే లక్ష్యం
- గ్రామ సర్పంచ్ పోశాల శైలజ సదానందం గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మీర్జంపేట గ్రామంలోని కొత్త గ్రామ పంచాయతీ నుండి పాత గ్రామపంచాయతీ వరకు డ్రైనేజి పనులను గ్రామ సర్పంచ్ పోశాల శైలజసదానందం గౌడ్ టెంకాయ ను కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేముల ప్రవీణ్ కుమార్ ఉపసర్పంచ్ మూల శ్యామలకుమారస్వామి, వార్డు మెంబెర్ లు పుల్లూరి అన్వితసాగర్,గొర్రె సుమలత,గోపు హేమలత కొమురయ్య,గ్రామస్తులు ఉయ్యాల కొమురెల్లి, ఉయ్యాల రాజమౌళి, ఉయ్యాల పోచాలు,కలువల జెపాల్ రెడ్డి,తిప్పని తిరుపతి ఉయ్యాల సాయిలు, ఉయ్యాల శ్రీధర్ (డా), ఉయ్యాల శ్రీధర్, బండ కొండాల్ రెడ్డి, కొలిపాక రాజిరెడ్డి,ఉయ్యాల సారయ్య, ముంజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్రదారులకు శిక్ష పడాలి

**న్యూఢిల్లీ ,తెలంగాణ చౌరసా:** జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎన్సీఈఆర్టీ) ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం కొత్త పాఠ్యపుస్తకంలో న్యాయవ్యవస్థలో అవినీతిపై ఒక అధ్యాయాన్ని ప్రచురించడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. ఈ వ్యవహారంపై, సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు చేసిన కుట్రేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి బాధ్యులెవరో తెలుసుకోవడం తమ విధి అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఎనిమిదో తరగతి పాఠ్యాంశ వ్యవహారంపై జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ప్రయోగించిన బుల్లెట్‌తో న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోందన్న ఆయన న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా ఉద్దేశపూర్వకంగా చేసిన చర్యగా కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో లోతుగా పాతుకుపోయిన కుట్ర ఉందన్న సీజేఐ బాధ్యులకు శిక్ష పడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎన్సీఈఆర్టీ బుధవారం ఇచ్చిన వివరణలో ఎక్కడా క్షమాపణ అన్న పదమే లేదని, పైగా వారు తమ చర్యను సమర్థించుకుంటున్నారని సీజేఐ మండిపడ్డారు.ఎన్సీఈఆర్టీ ముద్రించిన పుస్తకంలోని వివాదాస్పద అధ్యాయం ఉన్న భౌతిక, డిజిటల్ కాపీలను వెంటనే జప్తు చేయాలని సీజేఐ ఆదేశించారు.సదరు అధ్యాయం ఉన్న పుస్తకాన్ని ప్రింట్ చేయడం లేదా డిజిటల్ రూపంలో పంపిణీ చేయడంపై పూర్తిస్థాయి నిషేధం విధించాలని పేర్కొన్నారు. ఈ తప్పుకు బాధ్యులను చేస్తూ ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరించాలని ఎన్సీఈఆర్టీ డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, విద్యా మంత్రిత్వ శాఖకు సుప్రీం కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.మరోవైపు, కేంద్ర విద్యాశాఖ తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పాఠ్యాంశం వ్యవహారంలో సుప్రీం కోర్టుకు భేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం సమర్థించుకోవడం లేదని కోర్టుకు వెల్లడించారు. బాధ్యతాయుతమైన వ్యక్తులు అలాంటి పనిలో ఇకపై ఉండరని కోర్టుకు తెలిపారు. అది చాలా చిన్న పరిణామమని చెప్పిన సీజేఐ ప్రచురించిన పుస్తకం ఇప్పటికే మార్కెట్‌లో ఉందని, ఒక కాపీ తనకు కూడా వచ్చిందని తెలిపారు. ఈ అంశాన్ని పట్టించుకోకుండా వదిలేస్తే న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతుందని పేర్కొన్నారు. ఈ అంశంలో మీడియా బాధ్యతాయుతమైన పాత్ర పోషించిందని సీజేఐ ధర్మాసనం అభినందించింది. ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా మీడియా నిలిచిందని కొనియాడింది. పాఠ్యాంశంపై మరింత లోతైన దర్యాప్తు జరగాలని భావిస్తున్నట్లు చెప్పిన ధర్మాసనం తదుపరి విచారణను మార్చి 11కు వాయిదా వేసింది.

ఇదిలా ఉండగా, ఈ విషయంపై బీజేపీ ఎంపీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రా మీడియాతో మాట్లాడారు. "సుప్రీం కోర్టు ఈ సంఘటనను చాలా సీరియస్‌గా తీసుకుంది. సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈ కేసులో సొలిసిటర్ జనరల్ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. ఆయన దాని గురించి చాలా సానుకూలంగా ఉన్నారు. దీనికి ఎవరు బాధ్యులో తాము కనుగొంటామని, ప్రమేయం ఉన్న వారిని పట్టుకుని తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ పుస్తకాలు విడుదలైనా, వాటిని ఉపసంహరించుకోవాలి. దీనిపై బార్ చాలా ఆందోళన చెందుతోంది. ఇలాంటి చర్యను బార్ అంగీకరించదు. దాదాపు అందరు బార్ నాయకులు కోర్టులో ఉన్నారు. అలాంటి ఉత్తర్వును జారీ చేయడంలో సుప్రీంకోర్టుకు సహాయం చేస్తున్నారు. ఎన్సీఈఆర్టీ చర్య చాలా అభ్యంతరకరమైనదని, ఆ అంశంపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని బార్ అభిప్రాయపడింది." మనన్ కుమార్ మిశ్రా పేర్కొన్నారు.

**కేంద్రం యూటర్న్**

ఎన్సీఈఆర్టీ 8వ తరగతి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై మోడీ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసే ప్రయత్నం చేసింది .సుప్రీంకోర్టు సీరియస్ కావటంతో కేంద్రం యూటర్న్ తీసుకున్నది. పిల్లలకు ఇలాంటివి బోధిస్తారా..? అంటూ ప్రధాని మోడీ స్పందించినట్టు లీకులు వస్తున్నాయి. మరోవైపు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియా ముందుకు వచ్చి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ విద్యావిధానం మార్పులో భాగంగా ఎంతకైనా తెగబడటానికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ చేస్తున్న ప్రయత్నాలకు న్యాయవ్యవస్థ అంశం కాస్త వెనక్కి తగ్గేలా చేసిందని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# ఓయూ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వండి

- ఆరోగ్య మంత్రిని కలిసిన ఓయూ ఉద్యోగులు

**సికింద్రాబాద్, తెలంగాణ చౌరస్తా:** ఓయూ బోధనేతర సంఘాల ప్రతినిధులు సంఘాల నాయకులు, గురువారం ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహాని వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ మొదటి దశలో మంజూరు చెయ్యాలని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా బోధన బోధనేతర ఉద్యగులకు మొదటి దాగలోనే హెల్త్ కార్డ్స్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఆచార్య జి. మల్లేశంతో పాటు టీఎన్జిఓ, అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ తో పాటు ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఏలూరు శ్రీనివాస్, ఓయూ నేతలు ఆధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు,ఎన్ జి ఓ స్టాఫ్ అసోసియేషన్,టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్ నేతలు పాల్గొన్నారు.



# డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్య శిబిరం

- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం,ఐపిఎస్

**జమ్మికుంట, తెలంగాణ చౌరస్తా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" - సురక్షిత రహదారి ప్రయాణం కార్యక్రమంలో భాగంగా, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని డ్రైవర్లందరికీ భారీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు (గురువారం) జమ్మికుంటలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో ఈ శిబిరం నిర్వహించబడింది.రహదారి భద్రతలో డ్రైవర్ల కంటి చూపు అత్యంత కీలకమైనదని, ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....డ్రైవర్లు తమ ఆరోగ్యంతో పాటు కంటి చూపును ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని,స్పష్టమైన చూపు లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టడమే



ఈ శిబిరం ఉద్దేశమని పేర్కొన్నారు.జమ్మికుంట, పరిసర ప్రాంతాల్లోని ఆటో, క్యాబ్,లారీ,బస్సు,ఇతర వాహన డ్రైవర్లందరూ దాదాపు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వారికి కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి కళ్లజోళ్లు అందించామని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి,జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ, హుజురాబాద్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,వెంకటట్, లక్ష్మీనారాయణ,ఎస్సైలు శేఖర్ రెడ్డి ,నాగరాజు,స్వాతి , సతీష్ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విజయ్ నా భర్త

విజయ్ దేవరకొండ,రష్మిక మందన్నల మధ్య ఇన్నాళ్లుగా సాగిన సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెరపడింది. ఇద్దరి పెళ్లి గ్రాండ్ గా రాజస్థాన్ లో ఉదయ్ పూర్ లో జరిగింది. అనంతరం ఇద్దరు తమ పెళ్లి ఫోటోలను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఎమోషనల్ పోస్టు పెట్టారు. విజయ్‌ను 'నా భర్త' అని సంబోధిస్తూ ఆమె చేసిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విజయ్‌పై తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ రష్మిక అత్యంత ఎమోషనల్ నోట్‌ను షేర్ చేసింది. అసలైన ప్రేమ అంటే ఏంటో, మనశ్శాంతి అంటే ఎలా ఉంటుందో విజయ్ తనకు నేర్పించాడని ఆమె పేర్కొంది. "పెద్ద కలలు కనడం తప్పు కాదని, నా సామర్థ్యంపై నాకు నమ్మకం కలిగేలా విజయ్ ప్రతిరోజూ ప్రోత్సహించాడు. ఎవరూ చూడటం లేదన్నంత స్వేచ్ఛగా నన్ను ఉండనిచ్చాడు. నిజం చెప్పాలంటే అతని గురించి నేను ఒక పుస్తకమే రాయగలను" అని రష్మిక తన మనసులోని మాటలను బయటపెట్టింది.

ఈరోజు నీ వల్లే సాధ్యమైంది తన ఈ స్థాయికి, తన ఎదుగుదలకు విజయ్ ప్రధాన కారణమని రష్మిక చెప్పకొచ్చింది. "నేను ఏ స్థాయికి చేరాలని కలలు కన్నానో, అది ఈరోజు నీ వల్లే సాధ్యమైంది. నా కష్టసుఖాల్లో, విజయాల్లో అతిపెద్ద భాగస్వామిగా నువ్వు ఉన్నావు. నీ భార్యనవుతున్నందుకు, నిన్ను పెళ్లి చేసుకుంటున్నందుకు నాకు చాలా గర్వంగా, సంతోషంగా ఉంది. ఇక నుంచి మన జీవితం ఒక ఫుల్ పార్టీలా ఉండబోతోంది. ఐ లవ్ యూ విజయ్" అంటూ ఆమె పోస్ట్‌ను ముగించింది. ఇన్నాళ్లూ వీరిద్దరి గురించి వస్తున్న రూమర్లకు ఈ పోస్ట్‌తో అధికారికంగా ఫుల్ స్టాప్ పడటంతో, అభిమానులు ఈ క్రేజీ జంటకు సోషల్ మీడియాలో భారీగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కాగా వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన మొదటి సినిమా గీత గోవిందం (2018). పరశురామ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇందులో వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.ఈ సినిమా టైమ్ లోనే వీరిద్దరూ ప్రేమలో పడినట్లుగా వార్తలు వచ్చాయి. 2019లో డియర్ కామ్రేడ్ ఈ జంట మరోసారి స్క్రీన్ పైన తళుక్కుమంది. కేవలం ఈ రెండు సినిమాలతోనే ఈ జంట టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజీ కాంబో గా గుర్తింపు తెచ్చుకుంది. అందుకే వీరు నిజజీవితంలో కూడా ఒకటి కావాలని అభిమానులు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. ఇప్పుడిది నిజం అయింది.

Published and Managing Director by Gaddam Shyam on behalf Mithra Publications, Published at 1-9-1113/1/B, Street No. 11, Vidyanagar, Hyderabad, Telangana-500044.
Editor: GADDAM SHYAM, RNINO. TELTEL12241, tcnewsweb@gmail.com